www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
10 అక్టోబర్ 2025
సంపుటి:3 సంచిక: 282

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## వాళ్ల వల్లే



స్థానిక సంస్థల ఎన్నికలు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్

డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే

బీజేపీ, బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఫైర్

వారి కుట్ర స్పష్టంగా కనిపించింది

చట్టం చేసింది బీఆర్ఎస్

స్పష్టంగా రెండు పార్టీల కుట్ర

విశాలభారతి, స్టేట్ బ్యూరో: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకొచ్చిన జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో బీజేపీ, బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ మండిపడుతోంది. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపడంలో వారి కుట్ర స్పష్టంగా కనిపించిందని డిప్యూటీ సీఎం

మిగతా 2లో..




## నో '42'

తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం

బీసీ రిజర్వేషన్ జీవోపై స్టే

అంశం పై బీఆర్ఎస్ సెటైర్లు

రణరంగాన్ని సృష్టించాయి

బీసీ సంఘాలు ప్రభుత్వానికి అల్టిమేటం

సాధించి తీరుతామని భరోసా

బీసీలను మోసం చేసి అధికారం

ఆర్ కృష్ణయ్య హైకోర్టులో ఆందోళన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో హైకోర్టు తీసుకున్న నిర్ణయం రాజకీయ రణరంగాన్ని సృష్టించాయి. బీసీ రిజర్వేషన్ కోసం తీసుకొచ్చిన జీవోపై స్టే విధించడంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మరోవైపు బీసీ సంఘాలు కూడా ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చాయి. బీసీలు అధైర్య పడొద్దని కుట్రలను ఛేదించుకొని బీసీలకు రిజర్వేషన్లు సాధించి తీరుతామని మంత్రులు భరోసా ఇస్తున్నారు. తెలంగాణలో బీసీల ఇచ్చే రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. రాజకీయంగా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని

మిగతా 2లో..

# స్థానికంపై స్టే

## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు తాత్కాలిక బ్రేక్ పడింది

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

జీవో నంబర్ 9పై స్టే విధించింది

నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు

ప్రభుత్వం స్పందన చూడాలి

సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. నిన్న, గురువారం బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై స్టే విధించింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆ తర్వాత రెండు వారాల పాటు పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయాలని తెలిపింది. ఆ తర్వాత బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ చేపట్టనున్నట్టుగా తెలిపింది. దీంతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడింది. తెలంగాణ ఎన్నికల సంఘం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... గురువారం తొలి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఎన్నికలపై, జీవో నంబర్ 9పై స్టే విధించింది.

మిగతా 2లో..

ఒకవేళ బిల్లకు రాష్టపతి ఆమోదం తెలిపి ఉంటే, అప్పుడు రాష్ట ప్రభుత్వం నోటిఫై చేసి ఉండేదని తెలిపారు. గవర్నర్ గడువులోగా ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరా సహాని కేసు విషయాన్ని ప్రస్తావించిన సుదర్శన్ రెడ్డి... విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు వేరు అని అన్నారు. ఇందిరా సహాని కేసు విద్యా, ఉద్యోగాలకు సంబంధించినదని పేర్కొన్నారు.



## బీసీల సత్తా చూపిస్తాం

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే.. బీసీలకు తీరని అన్యాయం
- ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆవేదన.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి
- పెద్ద ఎత్తున బంద్ జరుపుతాము

02



## గల్లీలో కాదు ఢిల్లీలో కొట్లాడండి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు**

**మాజీమంత్రి హరీశ్ రావు**

**అంశంపై బీఆర్ఎస్ సెటైర్లు**

**ఆరు గ్యారెంటీల మాదిరిగా డ్రామా**

**రిజర్వేషన్ల కోసం పాటు పడిందా**

**బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధం**

**బీసీలను మోసం చేసి అధికారం**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ సెటైర్లు వేసింది. ఆరు గ్యారెంటీల మాదిరిగానే కాంగ్రెస్ 42శాతం బీసీ రిజర్వేషన్ల డ్రామా అని విమర్శలు గుప్పించారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు తీర్పుపై మాజీమంత్రి హరీశ్ రావు స్పందించారు. 'చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి. కలిసి రావడానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధం'అని

మిగతా 2లో..

## సుప్రీంలో తేల్చేద్దాం



బీసీ రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు

వీటి ఆధారంగానే ఎన్నికలు

నోటిఫికేషన్ కూడా వచ్చింది

స్టే కారణంగా రిజర్వేషన్లు చెల్లవు

ఆదేశాలను గౌరవిస్తామన్న ఎస్ఈసీ

సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటన

02

## భారీగా డ్రగ్స్ పట్టివేత

రాష్ట్రాన్ని డ్రగ్స్ వదలడం లేదు..

ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు

02



## 12న పల్స్ పోలియో కార్యక్రమం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పోలియో నిర్మూలనే లక్ష్యంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఈ నెల 12న వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ డే (ఎస్ఎన్ఐడీ)సందర్భంగా ఈ నెల 12న ఐదేండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆరు జిల్లాలను ఎంపిక చేశారు. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వలసలు వచ్చే వారు నివసించే జిల్లాలను గుర్తించారు. ఈ క్రమంలోనే హనుమకొండ,

మిగతా 2లో..

## బీఆర్ఎస్ పోరుబాట

తెలంగాణలో ఆర్టీసీ ఛార్జీల పెంపు

బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది

మహిళలకు ఉచిత బస్ ప్రయాణం

కుటుంబాలపై పెను భారం

బస్ భవన్ ముట్టడికి యత్నం

నేతలను పోలీసులు హౌస్ అరెస్టు

02



# బీసీల సత్తా చూపిస్తాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం నాయకులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో నంబర్ 9 హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల తర్వాత హైకోర్టు వెలుపల ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియను ఆపడం అనేది దురదృష్టకర పరిణామం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. అన్ని సంఘాలను సంప్రదించి చాలా పెద్ద ఎత్తున బంద్ జరుపుతామని తెలిపారు. బీసీలంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. బీసీల సత్తా అంటే ఏమిటో చూపిస్తామని తెలిపారు.



"ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఇది రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను ఆపారు. బుధవారం నుంచి చాలా మంది లాయర్లు వాదనలు వినిపించారు. కోర్టు మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండే. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. గురువారం సాయంత్రం వరకు ప్రభుత్వ స్పందన చూస్తాం. చూసి రాష్ట్ర బంద్‌ను జరిపి, మొత్తం రాష్ట్రాన్ని స్తంభింపజేస్తాం" అని ఆర్ కృష్ణయ్య తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. రాష్ట్ర బంద్ తేదీని రేపు ప్రకటిస్తామని తెలిపారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు.

ఇక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టు ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. నిన్న, ఈరోజు బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై స్టే విధించింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆ తర్వాత రెండు వారాల పాటు పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయాలని తెలిపింది. ఆ తర్వాత బీసీ రిజర్వేషన్ల అంశంపై విచారణ చేపట్టనున్నట్టుగా తెలిపింది.

# నో '42'

**( మొదటిపేజీ తరువాయి )**

ప్రభుత్వం కోర్టులో వాదించినప్పటికీ స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే రిజర్వేషన్‌లతో తాజాగా ఇచ్చిన లోకల్ బాడీ ఎన్నికలపై కూడా దీని ప్రభావం పడుతుంది. కోర్టు తన నిర్ణయాన్ని చెప్పిన వెంటనే బీసీ సంఘాలు, ప్రతిపక్షాలు ప్రభుత్వంపై ఒంటికాలిపై లేచి విమర్శలు గుప్పించాయి. కేవలం రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం హడావిడిగా ఈ ప్రక్రియ చేపట్టిందని అందుకే ఇలాంటి దుస్థితి వచ్చిందని ఆరోపించాయి. ఈ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గినా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉద్యమం చూడాల్సి ఉంటుందని బీసీ సంఘాలు హెచ్చరించాయి. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టుకు వెళ్లి, న్యాయపరమైన లొసుగులు సరిచేసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.




గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి ఉన్న మూడు నెలల గడువు ముగియకముందే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి తప్పు చేసిందన్నారు. ఇది చట్టవిరుద్ధమన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా చట్టపరమైన లొసుగులను సరిదిద్దుకుని సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీలకు న్యాయం చేయాలన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు "బిజెపి అడ్డుకుంటోంది" అనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు వేసినవారే కాంగ్రెస్ పార్టీకి చెందినవారని రాంచందర్ రావు ఆరోపించారు. మరో బీజేపీ నేత ఆర్ కృష్ణయ్య హైకోర్టులో ఆందోళన చేపట్టారు. బీసీల నోటికి దగ్గరగా వచ్చే అన్నం ముద్దను లాగేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొందరపాటు చర్యల కారణంగానే ఇది జరిగిందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం స్పందన చూసిన తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అనుకూలంగా చర్యలు లేకుంటే మాత్రం కచ్చితంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీసుకొస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెర తీసిందన్నారు బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ఎద్దేవా చేశారు. హైకోర్టు తీర్పు తర్వాత ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా ఆడుతున్నారని అన్నారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాట పెట్టండి. కలిసి రావడానికి బిఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధమని ప్రకటించారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిందిపోయి తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెర తీసారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు.

# బీఆర్ఎస్ పోరుబాట

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ఆర్టీసీ ఛార్జీల పెంపును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేరుతో కుటుంబంపై పెను భారం మోపుతున్నారని, ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు ఆరోపించారు. ఛార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. అయితే కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ కేటీఆర్, హరీష్, సహా కొద్ది మంది నేతలు ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ మార్గం నుంచి , మాజీ మంత్రి హరీష్‌రావు మెహదీపట్నం నుంచి , పద్మారావుగౌడ్ ఇంకో పక్క నుంచి బస్‌లు ఎక్కి బస్ భవన్‌కు చేరుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి టికెట్ తీసుకున్న నేతలు ప్రభుత్వం తీసుకున్న ఛార్జీల పెంపు నిర్ణయంతో ఒక్కో కుటుంబంపై నెలకు వెయ్యి రూపాయల వరకు భారం పడుతుందని అన్నారు. మహిళలకు ఉచితం అంటూనే మిగతా వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది సరికాదని ఆర్టీసీ నష్టాల్లో ఉంటే కచ్చితంగా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. దీనికి ప్రజలపై భారం వేయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి బస్ భవన వద్దకు బీఆర్ఎస్ నేతలు చేరుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఆర్టీసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు నేతలు యత్నించారు. అప్పటికే పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని నియంత్రించారు. నేతలతో అధికారులు చర్చించి కేవం నలుగురిని మాత్రమే ఎండీతో సమావేశమయ్యేందుకు అంగీకరించారు. దీనికి బీఆర్ఎస్‌నేతలు కూడా ఓకే చెప్పారు. పోలీసుల సూచన మేరకు కేటీఆర్, హరీష్‌రావు, పద్మారావు గౌడ్ ఎండీని కలిశారు. ఆర్టీసీ ఛార్జీల పెంపు, ప్రైవేటీకరణ ఆరోపణలు, ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బకాయిలు ఇతర సమస్యలపై చర్చించారు. బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం ఇచ్చిన తర్వాత బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లారు. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీని కోసం ఎంత దూరమైన వెళ్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఐదారుసార్లు బస్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు. ఓవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ స్థలాలను అమ్మకానికి పెడుతున్నారని మండిపడ్డారు. కొన్నింటిని తాకట్టు పెట్టి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. అన్ని విధాలుగా ఆర్టీసి పూర్తిగా నాశనం చేసి ప్రైవేటుపరం చేయాలని ప్లాన్ చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ ఆస్తులు తాకట్టు పెడుతున్న ప్రభుత్వం కార్మికులకి కూడా మంచి చేయడం లేదన్నారు బీఆర్ఎస్ నేతలు. వారికి రావాల్సిన బకాయిలను ఇంత వరకు ఇవ్వలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీకి ఇవ్వాల్సిన బకాయిలు కూడా చెల్లించడం లేదని మండిపడ్డారు. అటు ప్రజలు, ఇటు కార్మికులను కలుపుకొని వెళ్లి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# గల్లీలో కాదు ఢిల్లీలో కొట్లాడండి

**( మొదటిపేజీ తరువాయి )**

మాజీమంత్రి హరీశ్ రావు ప్రకటించారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. గత 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్ రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు' అని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి. మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడండి. పార్లమెంట్‌లో చట్టం చేయించి షెడ్యుల్ 9లో చేర్చండి. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయండి. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించండి. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుంది. ఢిల్లీని నిలదీస్తుంది అని మాజీమంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు.



**బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు**

కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. '55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది'అని మాజీ మంత్రి హరీశ్ రావు ఛాలెంజ్ విసిరారు.

మరోవైపు బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని....ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని మాజీమంత్రి పిలుపునిచ్చారు.

# స్థానికంపై స్టే

**( మొదటిపేజీ తరువాయి )**

అయితే ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తాయనేది వేచి చూడాల్సి ఉంది. ఇక, ఈరోజు వాదనల సందర్భంగా ప్రభుత్వ సూచనలను ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టు ధర్మాసనానికి తెలియజేశారు. రాష్ట్రంలో సమగ్ర కుల గణన సర్వే చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని అన్నారు. సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని... బీసీ జనగణన శాస్త్రీయంగా నిర్వహించినట్టుగా తెలిపారు. బీసీ కులగణనకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని చెప్పారు. ఏ ఒక్క పార్టీ అభ్యంతరం తెలుపలేదని అన్నారు.

# భారీగా డ్రగ్స్ పట్టివేత

- **హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్**
- **సుమారు 10 కోట్ల విలువైన డ్రగ్స్**
- **ఎఫిడ్రిన్ అనే డ్రగ్స్ సీజ్**
- **ఐదురుగు కలిసి డ్రగ్స్ తయారీ**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నగరాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా.. డ్రగ్స్ మూలాలు మాత్రం ఇంకా పూర్తిగా పోలేదు. తాజాగా హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడటమే ఇందుకు ఉదాహరణ. సుమారు 10 కోట్ల విలువైన డ్రగ్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకన్నారు. ఎఫిడ్రిన్ అనే డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఒక అపార్ట్‌మెంట్ వేదికగా ఐదురుగు కలిసి డ్రగ్స్ తయారీ చేస్తున్న సమాచారం అందుకున్న ఈగల్ టీమ్.. ఈ మేరకు సోదాలు నిర్వహించింది. జీడిమెట్ల పరిధిలోని సుచిత్రా క్రాస్ రోడ్స్ సమీపంలోని స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో సాయి దత్తా రెసిడెన్సీలో 220 కేజీల డ్రగ్స్‌ను ఈగల్ టీమ్ గుర్తించింది. ఈ ఘటనకు సంబంధించి నలుగుర్ని అరెస్ట్ చేయగా, ఒకరు పరారయ్యారు. ఈ డ్రగ్స్ విలువ స్థానిక మార్కెట్‌లో రూ. 10 కోట్లకు పైగానే ఉంటుందని అదే అంతర్జాతీయ మార్కెట్‌లో అయితే రూ. 70 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అపార్ట్‌మెంట్ వేదికగా డ్రగ్స్ తయారు చేస్తున్న వారిలో వాస్తవాయి శివరామకృష్ణ పరమ వర్మ, దంగేటి అనిల్, మద్దు వెంకట కృష్ణ, ఎం ప్రసాద్, ముసిని దొరబాబులు ఉన్నారు. వీరంతా కాకినాడ, తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాలకు చెందిన వారు కాగా, హైదరాబాద్‌లో ఉంటూ ఈ డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాల తయారీలో ప్రధాన నిందితుడిగా శివరామకృష్ణ ఉన్నట్లు గుర్తించారు. ఇతనిది ఏపీలోని కాకినాడ కాగా... మరికొందరితో కలిసి ఈ దందా చేస్తున్నట్లు తేలింది. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఇక ఎఫెడ్రిన్ తయారీకి బిగ్ స్కేల్ కెమికల్ యూనిట్ వినియోగంచినట్లు గుర్తించారు. డ్రగ్ తయారీకి వాడిన ఫార్ములా సైతం స్వాధీనం చేసుకున్నారు. ఇందుకోసం బొల్లారంలో ఉపయోగించిన యూనిట్ కూడా సీజ్ చేశారు.ఈ కేసులోని ప్రధాన నిందితుడిపై 2017, 2019 సంవత్సరాల్లో కూడా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు బయటపడింది. 2024 డిసెంబరులో ప్రధాన నిందితుడు... ఈ డ్రగ్ ను తయారు చేయడానికి ఒక ఫార్ములాను అందించాడు. ముడి పదార్థాలను కూడా సరఫరా చేశాడు. ఆన్ లైన్ మరియు బ్యాంకు లావాదేవీల ద్వారా రూ .8 లక్షలను బదిలీ చేశాడు. ఆ మొత్తాన్ని ఉపయోగించి... ఈ కేసులో ఇతరులు అదనపు పదార్థాలను కొనుగోలు చేశారు. మూడు దశల ప్రాసెసింగ్ తరువాత... తుది ఉత్పత్తిగా మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. ఈ సోదాల్లో సుమారు 220 కిలోల ఎఫెడ్రిన్ సరఫరాకు సిద్ధంగా ఈగిల్ పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేయగా.. ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# వాళ్ల వల్లే

**( మొదటిపేజీ తరువాయి )**

మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీసీ రిజర్వేషన్ల బిల్లు ను ఆపింది బీజేపీ ప్రభుత్వం కాదా?, రిజర్వేషన్లు 50 శాతం మించకుండా చట్టం చేసింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ ఆ రెండు పార్టీల కుట్ర స్పష్టంగా కనబడుతుంది. 42 రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం... తెలంగాణ మోడల్ దేశం మొత్తం అమలు చేసేలా మా కార్యాచరణ ఉంటుంది.ఢిల్లీలో మేమంతా ధర్నా చేసిన రోజు బిఆర్ఎస్ నేతలు అంతా ఎక్కడ ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కు చట్టబద్ధంగా చేయవలసిన పక్రియ అంతా ప్రభుత్వం చేసింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థ ల ఎన్నికల పక్రియ మొదలు పెట్టాలని కోర్టు ఆదేశించింది. బీసీ రిజర్వేషన్లు పెంచే ఆలోచన గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు ఉంటె ఎందుకు కులగణన చేయలేదు. బీసీలు అమాయకులు కాదు...బీసీ రిజర్వేషన్ల పెంపు ఎంత కఠినమైనదో తెలుసు. మా ప్రభుత్వం ఏర్పాటు కాగానే బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియ చేపట్టాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. 'హైకోర్టు తీర్పు కాపీ వచ్చిన తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. బీసీల రిజర్వేషన్ల పెంపు బీజేపీ, బిఆర్ఎస్ లకు ఏ మాత్రం ఇష్టం లేదు. 95 సంవత్సరాల తర్వాత బీసీ కులగణన జరిగింది బీసీ రిజర్వేషన్లు తగ్గించి బీసీలను బిఆర్ఎస్ మోసం చేసింది. బీజేపీ, బిఆర్ఎస్ లోపాయకారి ఒప్పందం తో బీసీ ల నోటి కాడి ముద్ద లాక్కున్నారు. మేము ఢిల్లీ లో ధర్నా చేస్తే...బీజేపీ, బిఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు' అని నిలదీశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం తేటతెల్లమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇన్నాళ్లపాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కారని, రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. న్యాయస్థానంలో నిలబడని జీఓతో మభ్యపెట్టారని, కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచిందన్నారు.

# సుప్రీంలో తేల్చేద్దాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాలు బీసీ రిజర్వేషన్ల చుట్టూ తిరుగుతున్నాయి. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇచ్చారు. నోటిఫికేషన్ కూడా గురువారం వచ్చింది. కానీ కోర్టు ఇచ్చిన స్టే కారణంగా రిజర్వేషన్లు చెల్లవు కాబట్టి ఎన్నికల ప్రక్రియ ఆగిపోయింది. కోర్టు ఆదేశాలను గౌరవిస్తామని ఎస్ఈసీ ప్రకటన చేసింది. ఇప్పుడు రేవంత్ ముందు స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి న్యాయపోరాటం కొనసాగించడం ..రెండు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలను నిర్వహించేయడం. స్థానిక ఎన్నిక ఎన్నికలను రేవంత్ నిర్వహించాలనుకుంటున్నారా.. వద్దనుకుంటున్నారా అన్నదానిపైనే తదుపరి ప్రభుత్వ వ్యూహం ఆధారపడి ఉంటుందని అనుకోవచ్చు. స్థానిక ఎన్నికలను నిర్వహించాలనుకుంటే గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ల జీవో ఆధారంగానే .. షెడ్యూల్ మార్చి.. నోటిఫికేషన్ జారీ చేస్తారు. అలా చేస్తే రాజకీయపరమైన విమర్శలు, బీసీలను మోసం చేశారన్న ఆరోపణలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే దీనికి పరిష్కారంగా న్యాయపరమైన వివాదాలు ఉన్నాయి కాబట్టి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తున్నామని .. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఇతర పార్టీలు అదే విధంగా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే అవకాశం ఉంది. అలా చేయడం వల్ల ఎదురుదాడి చేయవచ్చు.

ఒక వేళ స్థానిక ఎన్నికలు ఇప్పుడు అవసరం లేదని.. అదో తలనొప్పని రేవంత్ రెడ్డి అనుకుంటే న్యాయపోరాటానికి మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం హైకోర్టు లో విచారణ జరగాలంటే.. నాలుగువారాలు పడుతుంది. అందుకే మంత్రి వాకిటి శ్రీహరి తాము సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారు.



అలా వెళ్తే అక్కడ రిలీఫ్ వస్తుందని అనుకోవడానికి లేదు. ఎందుకంటే రిజర్వేషన్ల జీవోలో అన్ని సంక్లిష్టతలు ఉన్నాయి. న్యాయపోరాటం ఎంత కాలం సాగుతుందో చెప్పలేరు. అంత కాలం ఎన్నికలు నిర్వహించకుండా ఉండలేరు.

స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే.. బ్యాక్ లాగ్‌లా ఎప్పటికీ అలా ఉండిపోతాయి. ఎందుకంటే లోకల్ పోల్స్ కోసం గ్రామస్థాయి క్యాడర్ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. గత పన్నెండేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు రాజకీయ పరమైన పదవులు లేవు. గ్రామాల్లో, మండలాల్లో అధికారం లేదు. ఇప్పుడు ఆ అదికారాన్ని కోరుకుంటున్నారు. ఎలాగైనా ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలన్నా.. ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి. ఎన్నికలను వాయిదా వేసుకుంటూ పోతే.. భారంగా మారతాయి కానీ.. ప్లస్ అయ్యే అవకాశాలు ఉండవు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి కూడా వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తారని.. దానికి ప్లాన్ బీ అమలు చేస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారన్నది రెండు, మూడు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# బస్ భవన్ వద్ద ఉద్రిక్తత

**బిఆర్ఎస్ నేత దండెం రాంరెడ్డి అరెస్ట్**

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

రాష్ట్రంలో పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన "చలో బస్ భవన్" కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి బస్ భవన్ వైపు బయలుదేరిన రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రజల పక్షాన ప్రశ్నించిన ప్రతిసారీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి, నిర్బంధాలు, అరెస్టులు చేస్తోంది. ఇదేనా ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు.ప్రజాపాలన ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అడ్డగోలుగా దోచుకుంటోంది. వెంటనే పెంచిన బస్ చార్జీలను వెనక్కి తీసుకోవాలి. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కే. చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు,రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బారి నిరసన కార్యక్రమాలు చేపడతామని" హెచ్చరించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

- **రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటి చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**

**మరిపెడ, విశాలభారతి:**

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ ప్రాతినిధ్యం పెంచే విధంగా పొత్తులతో సంబంధం లేకుండా పోటీకి కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీ పొత్తుతో సంబంధం లేకుండా, మన పార్టీ ప్రాతినిధ్యం పెంచే విధంగా బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో నిలుపుదామని అన్నారు. గత బీఆర్ఎస్ పదేండ్ల ప్రజా వ్యతిరేక పాలన, బిజెపి అవలంబిస్తున్న మతతత్వ ,నియంతృత్వ విధానాలను ప్రతిఘటించే విధంగా వారికి బుద్ధి చెప్పి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఐ అభ్యర్థులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు పట్టం కట్టాలని కోరారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై మనువాదుల దాడి భారత రాజ్యాంగ వ్యవస్థ పై జరిగిన దాడి అని, ప్రతీ ప్రజాస్వామిక వాది ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, గాడిపల్లి వెంకన్న తురక రమేష్, పాల్గొన్నారు.





# 12న పల్స్ పోలియో కార్యక్రమం

**( మొదటిపేజీ తరువాయి )**

వరంగల్ జిల్లాలతో పాటు నగర, వలసలు ఎక్కువగా ఉండే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల్లో ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంపై ఇప్పటికే సంబంధిత శాఖలకు ఆదేశాలు వచ్చాయి. కాగా హనుమకొండ జిల్లాలో 84,301 మంది, వరంగల్ జిల్లాలో 20,121 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు.

**పొరుగు దేశాల్లో పెరుగుతున్న కేసులు..**

భారతదేశంలో చివరి పోలియో కేసు 2011లో నమోదైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ) లో చివరి కేసు 2007లో నమోదైంది. పోలియో కేసులు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రతి ఏడాది పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో పల్స్ పోలియో కార్యక్రమం జరరగా.. మూడేండ్లుగా పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్, ఇరాన్, తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్‌లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆయా దేశాల నుంచి మన దేశానికి రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో.. ప్రత్యేకంగా వరంగల్, హనుమకొండ సహా మరో 4 జిల్లాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలియో బూత్‌ల పరిధిలో 13, 14 తేదీల్లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేసే అవకాశముంది. దేశవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి రాకపోకలు జరిగే 290 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది.

# సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం

**తొర్రూరు, విశాలభారతి:**

సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం వంటిదని తహసిల్దార్ గడీల శ్రీనివాస్ తెలిపారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు పారదర్శక పాలన అందించడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం అని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి శాఖ పై ఉందన్నారు. ఆర్టిఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ప్రజలు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిటి నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# “ముఖ పరిచయం ఉంటేే మూడు బస్తాలట?

- ముడుపులు తే మరల పంపిణీ
- మూడుపులు ఇచ్చిన వారికే ముందస్తు బస్తాలు
- 330 బస్తాలకు సుమారు 220 మంది రైతులకు
- అందక 67 మంది రైతులు కన్నీరు పెట్టుకుంటున్న వైనం



**కురవి, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం గుండ్రాతిమడుగు సొసైటీలో రైతుల ఆగ్రహం ఉధృతమవుతోంది. సొసైటీకి 330 యూరియా బస్తాలు వచ్చినప్పటికీ, లిస్టులో కేవలం 287 మంది పేర్లు మాత్రమే నోటీసు బోర్డులో ఏఈఓ అతికించారు. అందులో సుమారు 220 మంది రైతులకు యూరియా పంపిణీ చేశారు. సుమారు 67 మంది యూరియా బస్తాలు ఏమయ్యాయని ఎందుకు పంపిణీ చేయలేదని ఏఈఓ ని రైతులు ప్రశ్నించారు. దీంతో సమాధానం ఇవ్వకుండా అక్కడినుండి వెళ్ళిపోయారు. దీంతో రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండ్రాతిమడుగు గ్రామ సొసైటీలో యూరియా పంపిణీ లెక్కల్లో గందరగోళం నెలకొంది. రికార్డుల ప్రకారం 330 బస్తాలు రాగా, 287 మంది రైతులకు ఇవ్వాలి ఇచ్చినా కూడా 43 బస్తాలు మిగులుతాయి కానీ రైతుకు ఒక బస్తా చొప్పున 220 మందికి ఇచ్చారు. మిగతా 110 బస్తాల హిస్టరీ కనిపించడం లేదు. ఏఈఓ రెడ్యా, సొసైటీ యజమాన్యం “ఇవ్వడానికి బస్తాలు లేవు” అంటూ రైతులను తిరస్కరించరు. ఇదే విషయంపై తండా రైతులు సొసైటీ ఎదుట ధర్నా చేపట్టారు. “మా పేర్లు చెప్పి యూరియా బస్తాలు లిస్ట్ లో చూపించి, నోటీసు బోర్డులో యూరియా బస్తాలు రాని వాళ్ళ పేర్లు చూపించారు. యూరియా బస్తాల కోసం వెళ్లి యూరియా బస్తా ఇవ్వాలంటూ వారి పట్టా ఆధారాలు చూపించడంతో మీరు ఇదివరకే బస్తాలు తీసుకున్నారు అంటూ నమోదయి ఉంది కనుక మీకు బస్తాలు ఇవ్వడం కుదరదు అంటూ వారిని తిరస్కరించారు. మా పేర్ల పైన ఎవరు తీసుకున్నారో రుజువు చూపించాలంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు.

# బీసీ సంక్షేమ సంఘం తీవ్ర నిరసన

- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు
- జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు
- గవర్నర్ ఆమోదం ఉంటే స్టే వచ్చేది కాదు
- కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రాష్ట్ర హైకోర్టు బీసీ రిజర్వేషన్ల పెంపుపై విధించిన స్టే ఆదేశాలను బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. చట్టబద్ధంగా తీసుకున్న నిర్ణయంపై కోర్టు జోక్యం అన్యాయమని, ఇది బీసీ సమాజానికి పెద్ద దెబ్బ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.హైకోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ ..చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బీసీలకు వ్యతిరేక చర్య. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రిజర్వేషన్లను పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారు. కోర్టులు కూడా బీసీలకు పూర్తి న్యాయం చేయడం లేదు అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు. అసెంబ్లీలో ఆమోదించిన చట్టానికి గవర్నర్ సంతకం ఉందా అని న్యాయస్థానం పదేపదే ప్రశ్నించింది. గవర్నర్ ఆమోదం ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు అని పేర్కొన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్లయితే ఎలాంటి న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని బీసీల హక్కులను రాజ్యాంగబద్ధంగా రక్షించాలి అని డిమాండ్ చేశారు.బిజెపి నేతలు బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించిన ఆయన, బిజెపి నేతలు గవర్నర్‌ను కలిసి ఉంటే ఆయన సానుకూల నిర్ణయం తీసుకునే వారు. కానీ వారు రాజకీయ లాభాల కోసం బీసీలతో నాటకాలు ఆడుతున్నారు అని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయి. ఒక పార్టీపై ఇంకో పార్టీ నెపం నెట్టడం తప్పు, ఎవ్వరూ బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదు అని జాజుల శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 10 రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆందోళనల్లో పార్టీలకు అతీతంగా బీసీలు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అలాగే రేపు హైదరాబాద్‌లో బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, అఖిలపక్ష రాజకీయ నాయకులు పాల్గొనే సమగ్ర సమావేశం నిర్వహించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు.

## ఏపీకే , పీఎం కిసాన్ లింకులు ఓపెన్ చేయొద్దు

- సమాచార హక్కు రక్షణ చట్టం -2005
- యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్



**చౌటుప్పల్, విశాలభారతి:**

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఏపీకే , పిఎం కిసాన్ లింకులు ఓపెన్ చెయ్యొద్దని అపరిచిత వ్యక్తులు చరవాణి కి కాల్ చేసి ఓటిపిలు చెప్పమని బ్యాంకు లోన్లు ఉన్నాయని బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయి కావున ఇలా రకరకాలుగా కాల్ చేసి అమాయక ప్రజలు బలి అవుతున్నారు కావున ఏమైనా లింకులు వస్తే ఏదైతే డిపార్ట్మెంట్ ఉంటదో ఆ డిపార్ట్మెంట్ అధికారులను సంప్రదించి సలహా తీసుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను.



# జోనల్ కబడ్డీ పోటీలు ప్రారంభం

- హాజరైన తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హయత్‌నగర్ జోనల్ పరిధిలో భాగంగా కబడ్డీ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని బాటసింగారం ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ స్వాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. హయత్‌నగర్ జోన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి అండర్-14, అండర్-17 విభాగాల్లో జట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ముఖ్య అతిథిలు చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ “స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా క్రీడలను ప్రారంభించడం నాకు గర్వకారణం. నేను కూడా కబడ్డీ క్రీడాకారుణ్ణే” అని గుర్తుచేశారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తే విద్యార్థుల చేరికలు పెరిగి, డ్రాప్‌ఔట్స్ తగ్గుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పెటా అధ్యక్షులు రాఘవరెడ్డి, హయత్‌నగర్ జోనల్ సెక్రటరీ నిర్మల, పీడీలు చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, ఉషాకిరణ్, హెచ్ఎం దాసరి ప్రతాప్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

**ఏటిసి భవనం గదుల పరిశీలన**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లోని పంజాగూడలోని ఏటిసి ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పంజాగూడలో నూతనంగా నిర్మాణం చేయబడిన ఏటిసి బిల్డింగ్ ను భవనంలోని గదులను, మిషనరీ ఏర్పాటు చేసే హాల్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ వి.లక్ష్మణ్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు ఏటిసి అందుబాటులో ఉండే విధంగా మిషనరీ, ఇతర పనులు పూర్తి చేసేటట్లు చూడాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు. బిల్డింగ్ పనులు 95 శాతం పూర్తయ్యాయని ఇంకా మిషనరీ రావాల్సి ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో గోపాల్, ఏటిసి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కందుకూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మండల , జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించి అక్కడ ఉన్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.





## మాజీ శాసనమండలి చైర్మన్ హౌస్ అరెస్ట్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**

మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ ను రాజేంద్రనగర్ పోలీసులు గురువారం తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ బస్ భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది ఈ నేపథ్యంలో ఆయనను ముందస్తుగా తెల్లవారుజామునే రాజేంద్రనగర్ పోలీసులు ఇంటికి చేరుకొని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాడుతున్న తమను హౌస్ అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు పాలకులకు మంచిది కాదన్నారు. ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సౌకర్యాలను అందించే బదులు రేట్లు పెంచడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గచ్చిబౌలిలో నాటు సారా కలకలం

- 10 లీటర్ల నాటు సారా, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

గచ్చిబౌలిలో నాటు సారా కలకలం రేపింది. గచ్చిబౌలిలోని నానక్ రామ్ గూడలో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న నాటు సారా వ్యాపారం రట్టయింది. పక్కా సమాచారంతో రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించి నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.దానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. గచ్చిబౌలి నానక్ రామ్ గూడలో నాటుసారా అమ్మకాలపై పక్కా సమాచారం అందుకున్న అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ధూల్ పేట్ కి చెందిన రాధికా బాయ్, శంకర్ లు నానక్ రామ్ గూడలో నాటు సారా అమ్ముతుండగా అధికారులు పట్టుకున్నారు . నిందితుల దగ్గర నుంచి



10 లీటర్ల నాటు సారా, టూవీలర్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ధూల్ పేటలో నాటుసారా తయారు చేసి నానక్ రామ్ గూడలో అమ్ముతున్నట్లు అధికారులు తెలిపారు లీటర్ నాటుసారా రూ. 4 వందలకు అమ్ముతున్నట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బస్సు చార్జీల పెంపుపై ప్రశ్నిస్తే అరెస్టులా

- బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం
- 20 నెలల పాలనలో 5 సార్లు బస్సు చార్జీలు పెంచారు
- రేవంత్ సర్కారుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన సత్తు వెంకటరమణారెడ్డి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

ఆర్టీసీ చార్జీలను పెంచడంపై బీఆర్ఎస్ ఇచ్చిన 'చలో బస్ భవన్' పిలుపు మేరకు నిరసనకు బయల్దేరిన మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి , ఎల్బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి , ఎమ్మెల్సీ సురభి వాణీదేవీ , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డిని అంబర్ పేట లో అడ్డుకుని పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సు చార్జీల పెంపుపై సత్తు వెంకటరమణారెడ్డి తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. నిరుపేదల నడ్డి విరుస్తూ అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును నిరసనగా బయల్దేరితే తమ నేతలను అన్యాయంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ నేతల అరెస్టులు అప్రజాస్వామికం, కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి ఇదొక నిదర్శనం. అరెస్టు చేసిన వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలి. 20 నెలల పాలనలో 5 సార్లు బస్సు చార్జీలు పెంచారు. భార్యకు ఫ్రీ అని భర్తలకు, విద్యార్థులకు టికెట్ డబుల్ చేశారు. ఇప్పటికే జీవో నెంబర్. 53, 54లతోకొత్త వాహనాలపై లైఫ్ ట్యాక్స్ పెంచి ప్రజలపై భారం వేశారు. ఇలా వాహన లైఫ్ టైం టాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- బీసీ రిజర్వేషన్లపై కరువైన స్పష్టత?
- బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ యాచారం
- మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

రాష్ట్రంలో బీసీ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలకు తెరలేపిందని, స్థానిక ఎన్నికలను నిర్వహించడంలో న్యాయస్థానాలను వాడుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించాడు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లపై రిజర్వేషన్లు కల్పిస్తామంటూ కొత్త రాజకీయ నాటకానికి తెరలెపిందని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డివి ఉత్తమాటలే అని బీసీలపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏమిటన్నది ప్రజలకు తెలిసిపోయిందని పేర్కొన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అని బుకాయించి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నాయకులను రాష్ట్రానికి రప్పించి దొంగహామీలు ఇచ్చిందెవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.






## వాడబలిజ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం

**వాజేడు, విశాలభారతి:**

వాజేట్ మండల పరిధి ధర్మారం గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు దశాబ్దాల కాలం పాటు వాడ బలిజ కులస్తులకు అన్యాయం జరుగుతూనే ఉంది. కావున వాజేడు మండలంలో బీసీ జనరల్ సీటు జడ్పిటిసి రావడంతో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను దృష్టిలో పెట్టుకొని వాజేడు మండలంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి వాడబలిజ కులస్తులకు జడ్పిటిసి టిక్కెట్ ఇచ్చి వాడ బలిజలకు న్యాయం చేయగలరని తెలియజేశారు. ఓడ బలిజ సంఘానికి న్యాయం జరగని ఎడల ఇండిపెండెంట్ గా మా సంఘం నుండి పోటీలు ఉంటామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య , మండల అధ్యక్షులు గార నాగార్జున రావు, అధికార ప్రతినిధి బోల్లె ఆదినారాయణ ,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, మాజీ ఉప సర్పంచ్లు బొల్లె బాబు, బోల్లె సూర్యం ,లెనిన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల సాధన కోసం పోరాడుదాం

**హైదరాబాద్, విశాలభారతి:**



తెలంగాణ ఎన్జీవో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం తేదీ 09.10.2025 న కన్వీనర్ ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ కో. కన్వీనర్ కస్తూరి వెంకట్ ల నాయకత్వంలో జరుగగా జిల్లా కార్య వర్గ సభ్యులు, వివిధ యూనిట్ ల నాయకులు పాల్గొన్న సమావేశంలో కేంద్ర సంఘ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు పర్వతాలు, ఈశ్వర్, పూర్వ అధ్యక్షులు ఆర్. లక్షన్ తదితరులు పాల్గొన్న సమావేశంలో ముజీబ్ మాట్లాడుతూ.. ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం టీఎన్జీవో సంఘం అనునిత్యం పోరాడుతుందని అందుకు ప్రతి ప్రాథమిక సభ్యుడు సంఘ పిలుపుమేరకు పాల్గొనాలని, రంగ రెడ్డి జిల్లా ఉద్యోగుల సమస్యలు ప్రధానంగా రంగ రెడ్డి జిల్లా కలెక్టరేట్ ఉద్యోగుల HRA 24శాతం, పెండింగ్ DA ల సాధన, పెండింగ్ బిల్లుల మంజూరు, హెల్త్ కార్డు ల మంజూరు, సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయడం, నూతన వేతన సవరణ తదితర పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో ఒక వైపు చర్చలు జరుపుతూనే, పోరాటాలకు సిద్ధం కావడం లో వెనకంజ వేయవద్దని పిలుపు నిచ్చారు...

త్వరలో టీఎన్జీవో రంగారెడ్డి జిల్లాకు రెగ్యులర్గా ఎన్నికలు జరపడం కోసం విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా తాలూకా స్తాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎన్నికలు నిర్వహించుకుందామని కో. కన్వీనర్ కస్తూరి వెంకట్ తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అన్ని టాలుక్వాలా అధ్యక్ష కార్యదర్శులు, తాత్కాలిక కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఆటోల్లోనే చెత్త వెయ్యాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో గురువారం జీవీపీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్ శేఖర్, సంగీత, సి.ఓ. విజయేందర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది సమన్వయంతో ప్రాంతంలో చెత్త, చెదారం తొలగింపు పనులు చేపట్టారు. మైలార్ దేవ్ పల్లి ప్రధాన వీధులు, కాలనీలలో చెత్త పేరుకుపోకుండా శుభ్రత చర్యలు చేపట్టారు. ప్రజలు నిర్దేశిత స్వచ్ఛ ఆటోల్లోనే చెత్త వేయాలని అధికారులు సూచించారు.



అదే విధంగా తడి పొడి చెత్తను విడిగా వేరు చేయాలని అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు అని సూచిస్తూ ప్రదేశంలో ముగ్గుతో హెచ్చరికలు వేశారు. “పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ శుభ్రతపై శ్రద్ధ చూపాలి,” అని సూపర్‌వైజర్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మణెమ్మ, జయంతి, నర్మల, అమీనాబీ, ప్రమీల, హేమలత తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే కారణంగానే మధ్యంతర స్టే

**తొర్రూర్, విశాలభారతి:**



రాజకీయ స్వలాభం కోసం బీసీల హక్కులను పణంగా పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ఆరోపించారు. తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూబీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం పట్ల.. కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ తెలిపారు. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈరోజు ఓబీసీలు ఎదుర్కొంటున్న దురవస్థకు కారణమని తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి, న్యాయపరమైన లొసుగులను సరిచేసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.ఆగస్టు 31న అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్‌కు పంపినప్పటికీ, గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి ఉన్న మూడు నెలల గడువు ముగియకముందే ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం గవర్నర్‌కు పంపిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ గడువు పూర్తికాకముందే ప్రభుత్వం తొందరపడి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి చట్టపరమైన లొసుగులను సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ప్రతీ అంశాన్ని రాజకీయ కోణంలో మాత్రమే చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని తెలిపారు.తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు "బిజెపి అడ్డుకుంటోంది" అనే దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేదా ఆలోచనల స్పష్టత లేదని విమర్శించారు.

# జోరు పెంచిన సమంత



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సమంత, హీరోయిన్ గా నటించడమే కాకుండా లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో కూడా అందరినీ ఆకట్టుకుంటున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తున్న సమంత, పర్సనల్ రీజన్స్ వల్ల గత కొంతకాలంగా సైలెంట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలో కంబ్యాక్ ఇవ్వాలని వరుస సినిమాలకు, వెబ్‌సిరీస్‌లకు సైన్ చేస్తున్నారు సమంత. అయితే సమంత కేవలం నటిగానే కాకుండా ఎంట్రప్రెన్యూర్ గా కూడా రాణిస్తున్నారు. ఆల్రెడీ సాకి, ఓ పెర్ఫ్యూమ్ లైన్ మరియు ఏకాం లాంటి స్కూల్ బ్రాండ్స్ కు ఓనర్ అయిన సమంత ఇప్పుడు తాజాగా బ్రాండ్ అంబాసిడర్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రముఖ ఆభరణాల సంస్థ జోయాలుక్కాస్ తాజాగా తమ ప్రచారకర్తగా సమంతను నియమించింది. ఇంటర్నేషనల్ మార్కెట్ లో తమ డిజైన్లు, ఆభరణాల నైపుణ్యాన్ని సమంత తనదైన శైలిలో పరిచయం చేస్తారని సంస్థ చైర్మన్ జాయ్ ఆలుక్కాస్ అన్నారు. నేటి మహిళల ఆత్మవిశ్వాసం, శైలి, ప్రత్యేక గుర్తింపును సమంత ప్రతిబింబించనున్నారని, ఆమె జోయాలుక్కాస్ ఫ్యామిలీలో భాగమవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. కాగా జోయాలుక్కాస్ కు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న సమంత, ఆభరణాలు ఎప్పుడూ వ్యక్తిగత శైలిని తెలియచేసే మార్గంగా తాను భావిస్తానని, ప్రతీ జ్యువలరీ వెనుక ఎన్నో ఎమోషన్స్, సెలబ్రేషన్స్ తో లాంటివి జోయాలుక్కాస్ లో ఉన్నాయని, అందానికి ప్రాధాన్యతనిచ్చే ప్రతీ మహిళను ఆత్మవిశ్వాసంతో ప్రకాశించేలా ప్రోత్సహించే బ్రాండ్ తో కలిసి వర్క్ చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.



# 'వార్ 2' హిట్? మెయిన్‌గా ఎన్టీఆర్..

లేటెస్ట్ గా ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చిన ఇండియన్ కంటెంట్ లో బాలీవుడ్ చిత్రం "వార్ 2" కూడా ఒకటి. దర్శకుడు అయాన్ ముఖర్జీ మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఇంకా బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ లతో చేసిన ఈ క్రేజీ యాక్షన్ మల్టీస్టారర్ ఇప్పుడు ఓటిటిలో వచ్చాక ఇంట్రెస్టింగ్ రెస్పాన్స్ ని అందుకుంటూ ఉండడం విశేషం. ఓటిటిలో విడుదల అయ్యాక వార్ 2 కి పాజిటివ్ రెస్పాన్స్ సోషల్ మీడియాలో కనిపిస్తుండడం విశేషం. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మరోసారి తమ హీరో డైనమిక్ ప్రెజెన్స్ లో పలు సాలిడ్ సీక్వెన్స్ లని షేర్ చేసుకుంటున్నారు.అంతే కాకుండా హృతిక్ రోషన్ పై కొన్ని సన్నివేశాలు ఇంకా దర్శకుడు అయాన్ ముఖర్జీ తారక్ ని ప్రెజెంట్ చేసిన విధానం కోసం కూడా మాట్లాడుకుంటున్నారు. సో ఓటిటిలోకి వచ్చాక మాత్రం వార్ 2 కి మంచి స్పందనే వస్తుందని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందించగా యష్ రాజ్ ఫిల్మ్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహించారు.

# 'డ్యూడ్' ట్రైలర్.. అదిరింది


రీసెంట్ గా కోలీవుడ్ సినిమా దగ్గర తన సత్తా చాటి తెలుగులో కూడా మంచి మార్కెట్ ని అందుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా యువతకి కనెక్ట్ అయ్యే సబ్జెక్టు లతో వస్తున్న తాను ఇప్పుడు మరోసారి అలాంటి సినిమాతో రాబోతున్నాడు. మరి ఆ చిత్రమే "డ్యూడ్". దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కించిన ఈ సినిమా దీపావళి కానుకగా రాబోతుండగా దీని తాలూకా ట్రైలర్ ని ఇపుడు మేకర్స్ రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ చూసాక మరోసారి టాలీవుడ్ కోలీవుడ్ యువతకి ఓ సాలిడ్ ఎంటర్టైనర్ ని అందించేలా ఉన్నాడని చెప్పొచ్చు. ఈ యువ బక్క పల్చని పర్సనాలిటీని వాడుకొని ఎలాంటి మ్యాజిక్ చేయొచ్చో ఇది వరకు కొందరు దర్శకులు చూపించారు. ఇక ఇప్పుడు కీర్తీశ్వరన్ వంతు వచ్చింది అని చెప్పాలి. ప్రదీప్ కి డిజైన్ చేసిన స్టైలిష్ మ్యానరిజంలు కానీ యాక్షన్ పార్ట్ గాని ఈ ట్రైలర్ లో సూపర్బ్ గా కనిపిస్తున్నాయి. ఓ పక్క ఎంటర్టైన్మెంట్, ఇంకోపక్క యాక్షన్, మరోపక్క లవ్ అండ్ రొమాంటిక్ ట్రాక్ లు సాలిడ్ గా కనిపిస్తున్నాయి. మమిత బైజుతో కానీ నేహా శెట్టితో సెపరేట్ ట్రాక్ లు ఇంప్రెసివ్ గా కనిపిస్తుండగా కమెడియన్ సత్య, శరత్ కుమార్ ఇలా చాలామంది నటుల నుంచి మంచి ఎంటర్టైన్మెంట్ దొరికేలా కనిపిస్తుంది. ఇలా ఓవరాల్ గా మాత్రం ఈ దీపావళికి డ్యూడ్ బాగానే క్లిక్ అయ్యేలా కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించారు.




# బికినీ అందాలతో రచ్చ రచ్చ

ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఒకరి తర్వాత ఒకరు గ్లామర్ ప్రదర్శన చేస్తూ సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఫాలోవర్స్ ను పెంచుకోవడం అనే మాట అటు ఉంచితే.. ఎక్కువగా వెకేషన్స్ కి వెళ్తూ అక్కడి వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తూ.. వీరు చేసే సందడి అంతా కాదు. ముఖ్యంగా అక్కడి నుంచి వీరు షేర్ చేసే ఫోటోలు చూస్తే మాత్రం అభిమానులలో సరికొత్త ఆలోచనలు పుట్టుకొస్తున్నాయి అనడంలో సందేహం లేదు. అంతేకాదు మనకు తెలియని ఎన్నో ప్రదేశాలను ఈ సెలబ్రిటీలు అలా ఫోటోల రూపంలో, వీడియోల రూపంలో అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే వీరికి ఫాలోవర్స్ కూడా భారీగా పెరిగిపోతున్నారు. అలా తమ అందాలతో పాపులారిటీ కూడా దక్కించుకుంటున్నారు ఈ హీరోయిన్స్. ఇదిలా ఉండగా తాజాగా ఇప్పుడు ఎక్కువగా చాలామంది హీరోయిన్లు బికినీ ఫోటోలతో సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్న విషయం తెలిసిందే. ఆ జాబితాలోకి ఇప్పుడు మరో బ్యూటీ కూడా వచ్చి చేరింది. ఆమె ఎవరో కాదు అమైరా దస్తూర్. ఇటీవల మాల్దీవ్స్ కి వెకేషన్స్ కి వెళ్ళిన ఈమె.. అక్కడి నుండి ఒక రిసార్ట్లో ఎంజాయ్ చేసిన ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో ప్రింటెడ్ ఆరెంజ్ కలర్ బికినీ ధరించి ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. షిప్పులో, స్విమ్ చేస్తూ.. అక్కడి వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తూ.. షేర్ చేసిన ఫోటోలు చూసే అభిమానులకు కూడా ఆహ్లాదకరంగా అనిపిస్తున్నాయని చెప్పవచ్చు. అంతేకాదు ఆమె తిన్న ఫుడ్ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంది అమైరా దస్తూర్. ప్రస్తుతం అమ్మడు షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అమైరా దస్తూర్ కెరియర్ విషయానికి వస్తే.. 1993 మే 7వ తేదీన ముంబై మహారాష్ట్రలో జన్మించింది. మోడల్ గా కెరియర్ ను మొదలుపెట్టిన ఈమె 2013లో హిందీ చిత్రం 'ఇసాక్' ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది. హిందీలోనే కాదు తెలుగు, తమిళ్ భాషల్లో కూడా సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. 2013లో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. 2018లో వచ్చిన 'మనసుకు నచ్చింది' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైంది.





# 'పెద్ది' ఫస్ట్ సింగిల్.. ఇక జాతరే!

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే "పెద్ది". రంగస్థలం సినిమా తర్వాత చరణ్ నుంచి రాబోతున్న మరో విలేజ్ డ్రామా ఇది కాగా దీని పట్ల మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాని ఎక్కడా కూడా తగ్గకుండా మేకర్స్ ప్లాన్ చేస్తుండగా లెజెండరీ సంగీత దర్శకుడు ఏ ఆర్ రెహమాన్ పాటలు ఇంకా స్కోర్ పై మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమా తాలూకా మ్యూజికల్ బ్లాస్ట్ కి రంగం సిద్ధం అవుతున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. మేకర్స్ త్వరలోనే సినిమా తాలూకా ఫస్ట్ సింగిల్ ని వదిలే సన్నాహాలు ఆల్రెడీ చేస్తున్నారట. అలాగే ఈ సాంగ్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ లపై ఉండొచ్చని టాక్. మరి రెహమాన్ ఈ సాలిడ్ కాంబినేషన్ కోసం ఎలాంటి ట్యూన్ అందించారో వేచి చూడాల్సిందే. క్లిక్ అయితే మాత్రం పాన్ ఇండియా లెవెల్లో జాతరే అనుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి వృద్ధి సినిమాస్ వారు నిర్మాణం వహించగా వచ్చే ఏడాది మార్చ్ 27న రిలీజ్ కి తీసుకొస్తున్నారు.



బాలీవుడ్ సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ హీరోయిన్స్ లో స్టార్ బ్యూటీ దీపికా పదుకోణ్ కూడా ఒకరు. అయితే బాలీవుడ్ లో ఆమె ఎంతో స్టార్ అయ్యి ఉండొచ్చు కానీ తన కండిషన్స్ వగైరా మాత్రం మన సైడ్ సెట్ కాకపోవడంతో ఉన్న అవకాశాలు కూడా పోగొట్టుకోవాల్సి వస్తుంది. ఇటీవల భారీ చిత్రాలు కల్కి 2898 ఎడి ఇంకా స్పిరిట్ చిత్రాల విషయంలో ఎలాంటి వివాదాలు ఆమె చుట్టూ తిరిగాయి అనేది అందరికీ తెలిసిందే. ఇవి ఇంకా పచ్చి గానే ఉన్నాయి అనే సమయంలో కొత్త వివాదంలో దీపికా పదుకోణ్ పేరు మళ్ళీ వైరల్ అవుతుంది. ఇటీవల ఆమె తన భర్త రణ్వీర్ సింగ్ తో కలిసి అబుదాబి టూరిజం కోసం చేసిన డ్రెస్సింగ్ విషయంలో ఈ వివాదం అంతా చోటు చేసుకుంటుంది. భారతదేశంలో అయితే దేవాలయాలకి వెళ్ళినపుడు కనీస జాగ్రత్తలు కూడా పాటించలేదు కానీ ఎక్కడో బయట సంప్రదాయాలు మాత్రం పాటిస్తుంది అని నార్త్ జనమే ఇపుడు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ సరికొత్త వివాదంపై కూడా దీపికా స్పందిస్తుందేమో అనేది చూడాలి.

# కొత్త వివాదంలోకి పదుకోణ్

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.